క్లుప్తంగా

18న బీసీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

జమ్మలమడుగు : మున్సిపాలిటి పరిధిలో బీసీ కార్పొరేషన్ రుణాలకు ఈ నెల 18వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ రుణాలకు దరఖాస్తులు చేసిన అభ్యర్థులు మంగళవారం ఉదయం 10:30 నిమిషాలకు మున్సిపల్ కార్యాలయంలో బ్యాంక్ మేనేజర్ల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు

కమలాపురం : బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న యువతీ యువకులకు ఈ నెల 18న ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని బ్యాంకుల మేనేజర్ల ఆధ్వర్యంలో రుణాలకు ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

పప్పుశనగకు మద్దతు ధర ప్రకటించాలి

ఎర్రగుంట్ల : పప్పుశనగకు మద్దతు ధర ప్రకటించి, ప్రభుత్వమే మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంవి సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఇల్లూరు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఎర్రగుంట్లలో విలేకరులతో వారు మాట్లాడుతూ అధిక వర్షాలు, మంచు వల్ల పంట దిగుబడి తగ్గిపోయిందన్నారు. శనగ విత్తన సమయంలో ప్రభుత్వం రూ.7,700లతో రైతులకు సబ్సిడీ ద్వారా ఇచ్చారని, పంట చేతికి వచ్చిన తర్వాత ధర తగ్గించి కొనుగోలు చేయడం ద్వారా రైతులు నష్టపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.6,638 ప్రకటించి మార్కెఫెడ్ ద్వారా మండలాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం


మాట్లాడుతున్న ఎంపీడీఓ కిరణ్‌మోహన్

వల్లూరు (చెన్నూరు) : సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని మండల అభివృద్ధి అధికారి కిరణ్‌మోహన్ చెప్పారు. శనివారం ఆర్థిక నేరాలపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారి సహకారంతో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని (ఫేక్ కాల్స్) నెంబర్ నుంచి ఫోన్ కాల్ వస్తే ఎవరూ లిఫ్ట్ చేయవద్దన్నారు. ఫోన్ చేసేవారు బ్యాంకు సిబ్బందిమని ఏటీఎం బ్లాక్ అయిందని చెప్పి ఓటీపీ పంపి వాటిని పంపించాలని కోరుతారన్నారు. వారు అడిగిన సమాచారం ఇస్తే బ్యాంకు ఖాతాలోని డబ్బులు దొంగిలిస్తారని తెలిపారు. అలా ఎవరైనా సైబర్ నేరాల్లో డబ్బు కోల్పోయినట్లయితే 1930 నెంబర్‌కు కాల్ చేసి తెలపాలన్నారు. అలాగే స్థానిక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ ఎఫ్ఏఎల్‌సీ వీరప్రసాద్, కెనరా బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ కష్టారెడ్డి, హెడ్స్ సంస్థ అధ్యక్షుడు కష్టయ్య చెన్నూరు ఏపీఎం వెంకటేశ్వర్లు సచివాలయ సిబ్బంది, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి

సింహాద్రిపురం : మండలంలోని రైతులందరూ విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పక రిజిస్టర్ చేసుకోవాలని వ్యవసాయాధికారి శివమోహన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని బిదినంచెర్ల గ్రామంలో ఆర్ఎస్‌కే సిబ్బంది నిర్వహిస్తున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను శనివారం ఏఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి ఉన్న రైతులకు గుర్తింపు సంఖ్య ఇవ్వడం వలన వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తారని తెలిపారు. రైతులు ఆధార్ కార్డు, ఆధార్‌కు అనుసంధానం చేసిన ఫోన్ నంబర్, పట్టాదారు పాసుపుస్తకం, ఈమెయిల్ ఐడీ, రైతులు ఐడీ నంబర్ తీసుకొని గ్రామంలో రైతు సేవాకేంద్రం సిబ్బందిని కలిసి రిజిస్టర్ చేయించుకోవాలని సూచించారు.

నివాళి


రమణారెడ్డి మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

సింహాద్రిపురం : మండలంలో అంకాలమ్మ గూడూరులో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు రమణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొన్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి శనివారం అంకాలమ్మ గూడూరు వెళ్లి రమణారెడ్డి భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈయన వెంట వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి శ్రీకాంత్‌రెడ్డి, స్థానిక నాయకులు ఉన్నారు.

చిరుతిండి.. ప్రమాదమండి

చిన్నారుల జీవితాలను తిరుతిళ్లు శాసిస్తున్నాయి. ఇంట్లో అమ్మ చేసిన తినుబండారాలకంటే వారు మార్కెట్‌లో దొరికే ఆహార పదార్థాలను ఇష్టపడుతుండడం పరిపాటి అయింది. పాఠశాల వద్ద తిరుతిళ్ల కోసం పరుగులు పెడుతున్నారు. కౌమారంలో సక్రమమైన ఆహారపు టలవాట్లు పాటించని పిల్లలు స్థూలకాయులుగా మారే ప్రమాదం ఉంది. అవసరానికి మించి బరువు పెరిగే అది ఎన్నో అనారోగ్యాలకు దారి తీస్తుంది. తిరుతిళ్లకు అలవాటు పడ్డ వాళ్లు పళ్లు, కూరగాయలు తినడానికి అంతగా ఇష్టపడరు. ఫలితంగా పోషకాల కొరత వల్ల వ్యాధినిరోధకశక్తి కూడా సన్నగిల్లుతుంది.



- పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- మార్కెట్‌లోని తిరుతిళ్లతో ప్రమాదం
- దుకాణాల్లో నాణ్యత లేని ఆహార పదార్థాలు
- చిన్నారుల పాలిట శావంగా మారుతున్న ప్యాకెట్ ఫుడ్

సింహాద్రిపురం : చిరుతిళ్లతో చిన్నారుల ఆరోగ్యంపై ముప్పు పొంచి ఉంది. చిన్నారులనే లక్ష్యం చేసుకునే ఆకర్షించే రంగులతో ప్యాకెట్లతో స్నాక్స్ తయారు చేసి కిరాణా షాపులకు సరఫరా చేసి విక్రయిస్తున్నారు. చిన్నారులు వాటికి ఆకర్షితులై అనారోగ్యం బారిన పడుతున్నారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో కిరాణా దుకాణాల్లో ఎక్కడా చూసినా నాణ్యతలేని ఆహార పదార్థాల ప్యాకెట్లు దర్శనమిస్తున్నాయి. వీటిని చూడగానే కొనివ్వాలంటూ చిన్నారులు మారం చేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో తల్లిదండ్రులు కొనుగోలు చేసి పిల్లలకు ఇస్తున్నారు. చివరకు అవి చిన్నారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వీటి వల్ల పిల్లల భవిష్యత్ తీవ్ర ప్రభావం చూపుతోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మార్కెట్లలోకి కల్తీ ఆహార పదార్థాలు

ధనార్జనే ధ్యేయంగా చిరుతిళ్లను విచ్చలవిడిగా మార్కెట్లలోకి వదులుతున్నారు. స్నాక్స్ ప్యాకెట్లుగా మార్చి వాటిని చలామణి చేస్తున్నారు. వాటిపై తయారయ్యే ప్రాంత చిరునామా, ఎంఎస్ఈ కూడా ఉండదు. సంస్థ పేర్లు కూడా అర్థం కాని రీతిలో ఉంటాయి. మరి కొన్ని అయితే ప్రముఖ కంపెనీల పేరును పోలి ఉంటూ మార్కెట్లలోకి నకిలీ ఆహార పదార్థాల జోరు సాగుతోంది. చూడగానే తినాలనిపించే విధంగా వాటిని తయారు చేస్తున్నారు. విచ్చలవిడిగా దుకాణాల్లో ప్యాకెట్లను దండలుగా వేలాడ తీసి విక్రయిస్తున్నారు. వీటికి సంబంధించి మండలంలో ప్రతిరోజూ వేలాది రూపాయల్లో వ్యాపారం జరుగుతోంది. అధికారుల తనిఖీ లేక పోవడంతో ఎవరి ఇష్టం వారిది అన్నట్లుగా పరిస్థితి తయారైంది.



చిరుతిళ్లు తింటే రోగాలు

నాసిరకం చిరుతిళ్లు పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ఇవి ఎక్కువ రోజులు నిల్వ ఉండాలన్న ఉద్దేశంతో వాటిలో వివిధ రకాల కెమికల్స్ వాడుతున్నారు. రుచి కోసం ఎక్కువ మోతాదులో మసాలా, ఆకర్షణీయమైన రంగుల కోసం ప్రమాదకర పొడర్లు కూడా వినియోగిస్తారు. వీటిని తినడం వల్ల ఆరోగ్య సమస్యలు తప్పవు.

- డాక్టర్ అయేషా, వైద్యాధికారిణి, బిదినంచర్ల, సింహాద్రిపురం

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

జమ్మలమడుగు : వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అర్బన్ సీఐ లింగప్ప పేర్కొన్నారు. శనివారం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఎస్పీ జూనియర్ కాలేజీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వాహనాలు వేగంగా నడుపకూడదని సూచించారు. వేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలతో పాటు ప్రాణాలు కూడా కోల్పేయే అవకాశం ఉందని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు జరుగవని సూచించారు. అనంతరం కాలేజీ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి పాత బస్టాండ్‌లో మానవహారంగా ఏర్పడి ట్రాఫిక్ నిబంధనలతోపాటు ప్రమాదం జరిగిన వెంటనే మానవత్వంతో వారిని కాపాడే ప్రయత్నం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.


జమ్మలమడుగు: విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు


ఎర్రగుంట్ల: ర్యాలీలో పాల్గొన్న సీఐ నరేష్‌బాబు, విద్యార్థులు


కమలాపురం: ర్యాలీలో పాల్గొన్న సీఐ, ఎస్ఐ

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుంచి శనివారం రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఎర్రగుట్ల పట్టణ సీఐ నరేష్‌బాబు ప్రారంభించారు. ర్యాలీ నాలుగు రోడ్ల కూడలి వరకు సాగింది. ఈ సందర్భంగా సీఐ నరేష్ బాబు మాట్లాడుతు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు.

కమలాపురం : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కమలాపురం సీఐ షేక్ రోషన్, ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులతో కలసి పోలీస్ స్టేషన్ నుంచి సంబటూరు బస్టాండు వరకు రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ప్రయాణీకుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. ముఖ్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. ముఖ్యంగా బైక్‌లో వెళ్లే వారు హెల్మెట్, కారు డ్రైవ్ చేసే వారు తప్పని సరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రాజగోపాల్‌రెడ్డి, అధ్యాపక, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శుభ్రత ఆరోగ్యానికి భద్రత


పులివెందుల టౌన్: పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ సీఐ


కమలాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ జగన్నాథ్


పెండ్లిమర్రిలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు

- ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్
- ప్రజలకు అవగాహన కల్పించిన అధికారులు

పులివెందుల టౌన్ : శుభ్రత ఆరోగ్యానికి భద్రత అని ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఇస్లాంపురం జిల్లా పరిషత్తు ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయుడు బండి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్వచ్ఛత కార్యక్రమంలో పులివెందుల ఎక్సైజ్ శాఖ సి.ఐ. ఎల్.చెన్నారెడ్డి, ఎస్.ఐ.యస్.రామ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని అమలు చేయాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను పాటించాలని సూచించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్‌లు ఆంజనేయులు, ప్రసాద్, జగదీష్, మల్లికార్జునరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు సనావుల్లా, లతీఫ్, యూనస్, ఇక్బాల్, శ్రీదేవి, లలిత, హుస్సేన్ పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామ పంచాయతీలో శనివారం అధికారులు స్వర్ణాంధ్ర - స్వచ్ఛ దివస్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ఎంపీడీఓ వెంకటరమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా తడిపొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. పాఠశాల నుంచి ర్యాలీగా వచ్చిన గ్రామంలోని నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం ఏర్పడి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శివప్రసాద్, ఈఓపీఆర్డీ రహమత్తుల్లయ్య, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో..

ఎర్రగుంట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆరోగ్య వైద్య కేంద్రం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ దివస్‌పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే వ్యాధులు దూరం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు జోత్స్న, వైఎస్సార్‌సీపీ నాయకుడు డేవిడ్ పాల్గొన్నారు.

ఆర్టీపీపీలో..

డాక్టర్ ఎంవీఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఆర్టీపీపీ ఉద్యోగులు శనివారం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల శుభ్రత ముఖ్యమని పేర్కొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

కమలాపురం : ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ సూచించారు. శనివారం నగర పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా మున్సిపల్, మెప్మా సిబ్బందితో పాటు వేదాస్ స్కూల్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన నీలం, ఆకుపచ్చ, ఎరుగు రంగు గల బుట్టలు ఉపయోగించి తడి, పొడి, ప్రమాదరకమైన చెత్తను వేరువేరుగా ఇంటి వద్దకు వచ్చిన పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయలన్నారు. చెత్తా చెదారాన్ని కాలువల్లో వేయకుండా ఇండ్ల వద్దకు వచ్చే మున్సిపల్ ట్రాక్టర్లలో వేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

నల్లింగాయపల్లెలో..

మండల పరిధిలోని నల్లింగాయపల్లెలో ఈఓపీఆర్డీ కేజియా ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌ను నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే 90 శాతం రోగాలు దూరం అవుతాయని ఆమె ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరిగి పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్రారెడ్డి, కార్యదర్శి, శ్రీలత, ఏపీఎం గంగాధర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎర్రగుంట్ల: పోట్లదుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీఓ, అధికారులు

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పెండ్లిమర్రిలో ఎంపీడీఓ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. అనంతరం పెండ్లిమర్రి ప్రధాన రహదారిలో మానవహారంగా ఏర్పడి స్వర్ణాంధ్ర - స్వచ్ఛ దివస్‌పై ప్రతిజ్ఞ చేశారు. అలాగే నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో, పొలతల శైవ క్షేత్రంలోని మల్లేశ్వరస్వామి ఆలయ పరిసరాల్లో కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగమల్లారెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా, ఎంఈఓ సుజాత, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లె : మండలంలోని పలు గ్రామాల్లో శనివారం పారిశుద్ధ్యంపై అవగాహన కార్యక్రమాలు నిరహించినట్లు ఎంపీడీఓ చంద్రమౌలీశ్వర్ తెలిపారు. వీరపునాయునిపల్లెలో సంగమేశ్వర విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మూడు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, ఈఓపీఆర్డీ పులిరామ్‌సింగ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయలక్ష్మి, సంగమేశ్వర పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెన్నూరులో..

వల్లూరు (చెన్నూరు) : చెన్నూరు గ్రామపంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ విజయ భాస్కర్, ఎంపీడీఓ కిరణ్‌మోహన్‌రావు, మెడికల్ ఆఫీసర్ చెన్నారెడ్డి, ఏపీఎం వెంకటేష్ వెలుగు సీసీలు, గుర్రమ్మ, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ పాల్గొన్నారు.

స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకుందాం

జమ్మలమడుగు : జమ్మలమడుగు మున్సిపాలిటీని స్వచ్ఛమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకుందామని టీడీపీ ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోనాపురుషోత్తం, రమణారెడ్డి, నాగేంద్ర పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : మండలంలోని చింతకొమ్మదిన్నె గ్రామపంచాయతీ నందు స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె గ్రామ సర్పంచ్ కే.మహేశ్వరి, ఎంపీడీఓ కుల్లాయిబాబు, ఎక్సైజ్ సూపరిండెంట్ రవికుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ వినోద్ కుమార్,ఈఓఆర్డి వెంకటసుబ్బారెడ్డి ,ఎంఈఓ రమాదేవి , చింతకొమ్మదిన్నె హైస్కూల్ హెడ్మాస్టర్ కే.శోభారాణి, ఏఈ హౌసింగ్ శ్రీనివాసులు, వెలుగు ఏపీఎం రాజు పాల్గొన్నారు


వీరపునాయునిపల్లెలో..


చెన్నూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, పోలీసులు


చింతకొమ్మదిన్నెలో..

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత


వేంపల్లె: వేడుకల్లో పాల్గొన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి


కమలాపురం: బోగాదమ్మకు పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎంపీ అవినాష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం పందిళ్లపల్లె గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ బోగాదమ్మ, పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలకు ఎంపీ, మాజీ ఎమ్మెల్యే హాజరయ్యారు. వారిని ఆలయ కమిటీ సభ్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం స్థానిక నేతలు ఎంపీ, మాజీ ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాలెం సుబ్బారెడ్డి, సంబటూరు ప్రసాద్‌రెడ్డి, గంగాధర్ రెడ్డి, సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, చెన్నకేశవ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, శ్రీనువాసులరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, కొండారెడ్డి, కిషోర్ కుమార్‌రెడ్డి, విజేంద్రారెడ్డి, శివకుమార్‌రెడ్డి, సురేంద్రారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సాయినాథ్ రెడ్డి, జిలానీ బాషా, కమాల్‌బాషా, బషీర్, నజీర్ పాల్గొన్నారు.

వేంపల్లె : గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గొప్ప ఆధ్యాత్మికవేత్త అని ఎంపీ అవినాష్‌రెడ్డి అన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వేంపల్లె పట్టణంలోని బక్కన్న గారి పల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతికి సేవాలాల్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. మహనీయులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం బక్కన్నగారిపల్లెలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త మహేష్ అనారోగ్యం బాధపడుతున్న విషయాన్ని ఎంపీ తెలుసుకొని పరామర్శించారు. కార్యక్రమంలో వేంపల్లె జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, మల్లయ్య, ఎంపీటీసీ వరాలమ్మ పాల్గొన్నారు.

డయాలసిస్ సెంటర్లో మద్యం బాటిళ్లు లభ్యం

పులివెందుల రూరల్: పట్టణంలోని పాత ప్రభుత్వాసుపత్రి సమీపంలో ఉన్న డయాలసిస్ సెంటర్లో సిబ్బంది మూడు నెలలుగా రోగులకు సరైన వైద్యం అందించకుండా మద్యం తాగుతున్నారనే ఆరోపణలు శనివారం వెలుగులోకి వచ్చాయి. డయాలసిస్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో అప్పటి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి డయాలసిస్ సెంటర్‌ను పులివెందులలోనే ఏర్పాటు చేయించారు. అప్పటి నుంచి ఎంతోమంది డయాలసిస్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేవారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సరైన వైద్యం అందడం లేదని రోగులు వాపోతున్నారు. శనివారం డయాలసిస్ సెంటర్‌కు పులివెందుల ప్రాంతంలోని కొంతమంది వ్యక్తులు వెళితే అక్కడ మద్యం బాటిళ్లు, కూల్‌డ్రింక్స్ కనిపించడంతో ప్రజలు వైద్యులతో వాగ్వాదానికి దిగారు. సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పులివెందులలో డయాలసిస్ సెంటర్లో మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం


నూతన వధూవరులతో మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

చింతకొమ్మదిన్నె : ఇప్పపెంట ఎంపీటీసీ సభ్యుడు నారే నాగరాజు కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుక శనివారం రాత్రి స్థానిక జయరాజ్ గార్డెన్స్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి నూతన వధూవరులు చెన్నకృష్ణ, సాయి తేజస్వినిలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.